

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్

శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

కామారెడ్డిలో రేవంత్ పోటీ చేస్తే గెలుపు ఖాయం

- ఎమ్మెల్సీ, కాంగ్రెస్ జగిత్యాల అభ్యర్థి జీవన్‌రెడ్డి
- పార్టీ కార్యకర్తలతో సమావేశం



2లో...

సిరిసిల్లలో బీఎస్పీ నేతల ఆందోళన

- బీఎస్పీ సభకు అనుమతివ్వండి
- మున్సిపల్ కార్యాలయం ఎదుట నాయకుల ఆందోళన
- అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

2లో...



కమలం విలాపం



- సిరిసిల్ల, మానకొండూర్, జగిత్యాలలో ముసలం
- రాజీనామా బాటలో పలువురు సీనియర్ నాయకులు
- బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీనామా
- బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైన గడ్డం నాగరాజు?
- మానకొండూర్‌లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీకి అజయ్‌వర్మ సిద్ధం..
- జగిత్యాల అభ్యర్థిపై సీనియర్ నాయకుని తీవ్ర అసంతృప్తి

మిగతా 2లో...

కేంద్రంలో అధికారం ఉందన్న ధీమా తప్ప ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో బీజేపీకి పెద్దగా వెలుగు లేదనే చెప్పొవచ్చు. రెండు, మూడు చొట్ల తప్ప మిగిలిన ఏ స్థానంలోనూ కనీస పోటీనిచ్చే పరిస్థితి లేకపోగా.. అభ్యర్థులూ కరువయ్యారు. అరువు తెచ్చుకుని మరీ వరంగల్ జిల్లా వాసిని సిరిసిల్లలో పోటీకి దింపడం, మానకొండూర్, జగిత్యాలలో బీఆర్ఎస్ రెబెల్స్‌కు అవకాశం ఇవ్వడం పట్ల ఆ సెగ్మెంట్లలోని పార్టీలో ముసలం ముదిరింది. ప్రకటించిన అభ్యర్థులపైనే విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతుండగా.. పలువురు సీనియర్లు పార్టీని వీడుతున్నారు. మరోవైపు బీజేపీ అయినా తమ సామాజిక తరగతికి టిక్కెట్లు ఇస్తుందని భావించిన పద్మశాలీలకు భంగపాటే ఎదురైంది. దీంతో ఏ రాజకీయ పార్టీ కూడా తమకు టిక్కెట్ ఇవ్వకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోరుట్లలో బంద్‌కు పిలుపునివ్వడం గమనార్హం.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ కలెక్టర్, సీపీపై ఈసీ బదిలీ వేటు

నవతెలంగాణ - కరీంనగర్ :

ఎన్నికల వేళ రాష్ట్రంలో మరో ఇద్దరు అధికారులపై వేటు పడింది. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కరీంనగర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, పోలీసు కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇద్దరిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా బదిలీ చేస్తున్నట్లు ఈసీ పేర్కొంది. వేటుకు గురైన కలెక్టర్, సీపీలను సాధారణ పరిపాలన శాఖకు (జీడీఏ) రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. కాగా రాష్ట్రంలో పలువురు అధికారులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని ప్రతి పక్షాలు ఆరోపణలు చేస్తున్న తరుణంలో తాజాగా కరీంనగర్ కలెక్టర్, సీపీపై బదిలీ వేటు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.





కాంగ్రెస్ సెకండ్ లిస్టులో నాలుగు స్థానాలు ఖరారు

- హుస్నాబాద్ బరిలో పొన్నం అభ్యర్థిత్వానికి గ్రీన్ సిగ్నల్
- చొప్పదండిలో మేడిపల్లి సత్యానికే అవకాశం
- హుజురాబాద్, కోరుట్లలో 'వొడితల', 'జువ్వాడి' వారసులు
- ఇంకా తేల్చని కరీంనగర్, సిరిసిల్ల స్థానాలు

2లో...



పొన్నం ప్రభాకర్



మేడిపల్లి సత్యం



జువ్వాడి నర్సింగరావు



వొడితెల ప్రణవ్‌బాబు

కేటీఆర్‌పై రెండు వందల నామినేషన్లు వేస్తాం

- కల్వకుంట్ల కుటుంబానికి బుద్ధి చెప్తాం
- అమర వీరుల కుటుంబ సభ్యులు హెచ్చరిక



మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎం రఘుమారెడ్డి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ అమరువీరుల కుటుంబాల నుంచి 200 నామినేషన్లు వేసి, తన సోదరి కవితకు రైతులు బుద్ధి చెప్పినట్లు కేటీఆర్‌కు కూడా ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్తామని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎం రఘుమారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అమర వీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్యవేదిక, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, దళిత సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నామినేషన్లు వేసి కల్వకుంట్ల కుటుంబాన్ని ఓడిస్తామన్నారు. ఉద్యమాలు చేయమని పిలుపునిచ్చిన ఈ నాయకులు, నేడు మా తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం మా పిల్లలు ఆత్మ బలిదానాలు చేస్తే, వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల కోసం నేటి వరకు సుమారు 5000మంది నిరుద్యోగ యువత ఆత్మబలి దానాలు చేసుకున్నారని వాపోయారు. రాబోయే ఎన్నికలలో కల్వకుంట్ల కుటుంబాన్ని ఓడించి, తెలంగాణని రక్షించుకుందామని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు మమత, సునీత, ప్రేమలత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వదంతులు నమ్మవద్దు



- నియోజకవర్గ అభివృద్దే నా మతం
- గతంలో నేను చేసిన పనులు ప్రజలకు తెలుసు
- నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నా
- స్వతంత్ర అభ్యర్థిగానే బరిలో ఉంటా
- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

నియోజకవర్గ ప్రజలకు నేను చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గోదావరిఖని శివాజీ నగర్‌లోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నేను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోకి మారుతానని ఎప్పుడు, ఎక్కడా ప్రకటించలేదు. కొద్ది రోజుల క్రితమే బీజేపీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించాను. నేను ఎన్నికల బరిలో ఉండడాన్ని తట్టుకోలేని కొంతమంది నాయకులు నాపై అసత్య ప్రచారాలకు దిగుతున్నారు. ఇక్కడి ప్రజలకు నిజాయితీ పరులెవరో దొంగలెవరో అంతా తెలుసన్నారు. బీజేపీ నుంచి తనకు టికెట్ వచ్చే అవకాశం ఉన్నా సిద్ధాంత పరంగా ఆ పార్టీలో ఇముడ లేక పార్టీ సభ్యత్వంతో పాటు పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి సైతం రాజీనామా చేశానన్నారు. నియోజకవర్గ ప్రజలు, సలహాదారుల సూచన మేరకే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నానన్నారు. ఈ సారి చివరి అవకాశంగా తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైరపర్సన్ జాలి రాజమణి, నాయకులు వడ్లూరి రవి, పిడుగు కృష్ణ, కుసుమ కుమారి, మంచికట్ల భిక్షపతి, మొలుగూరి వీరన్న, జనగామ రాజలింగం, డేవిడ్ రాజు, బండారి రాజమల్లు, చంద్రశేఖర్, రాజ్‌కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
రాజన్న సిరిసిల్ల
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

కామారెడ్డిలో రేవంత్ పోటీ చేస్తే గెలుపు ఖాయం

మొదటి పేజీ తరువాయి

నవతెలంగాణ- జగిత్యాల : ఈ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాలనే కసితో ప్రజలు ఉన్నారని, కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి పోటీ చేస్తే గెలుపు ఖాయం అని ఎమ్మెల్సీ, జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో శుక్రవారం నిర్వహించారు. కేసీఆర్ ను ఓడించే దమ్ము టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి మాత్రమే ఉందన్నారు. రేవంత్ కామారెడ్డి బరిలో ఉంటే కేసీఆర్ ఓటమి పాలవడం ఖాయమని పేర్కొన్నారు. గతంలో ఎన్టీఆర్‌ను చిత్తరంజన్ దాస్ ఓడించినట్లుగా కామారెడ్డిలో రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను ఓడిస్తాడని తెలిపారు. కామారెడ్డిలో ప్రతి ఓటరూ ఓ కార్యకర్తగా మారి రేవంత్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి ప్రభావం రాష్ట్రమంతా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి 75 నుంచి 80 సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక సీఎం గతంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు టూరిస్ట్ స్పాట్‌గా మారుతోందని చెప్పారని ఇప్పుడు అదే నిజమైందని ఎద్దేవా చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం దొరా సంతకం పెట్టమంటే ఇంజనీరింగ్ ఆఫీసర్లు సంతకం పెట్టారని సాంకేతికంగా పరిశీలించకుండా కాళేశ్వరం డిజైన్ చేసినందుకు సంబంధిత అధికారులను కటకటాల్లో పెట్టాలని అన్నారు.

సిరిసిల్లలో బీఎస్పీ నేతల ఆందోళన

మొదటి పేజీ తరువాయి



బీఎస్పీ నేతలను అడ్డుకుంటున్న పోలీసులు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముందు బీఎస్పీ శ్రేణులు ఆందోళనకు దిగారు. నవంబర్ 1న ఆర్ఎస్ ప్రవీణ్ సభ ఉన్నదని, దానికి మున్సిపల్ అధికారులు అనుమతులు ఇవ్వకుండా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మున్సిపల్ ముందు నిరసన చేపట్టారు. మున్సిపల్ ముందు ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగడంతో, పెద్ద ఎత్తున వాహనాలు రహదారికి ఇరువైపుల నిలిచిపోయాయి. ఒకదశలో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బీఎస్పీ శ్రేణులు ఆందోళనను విరమించకపోవడంతో, పోలీసులు వారిని బలవంతంగా పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ క్రమంలో మంత్రి కేటీఆర్‌కు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ సభ నిర్వహించే కళాశాల మైదానంలో ఆ కళాశాల నుంచి అనుమతి తీసుకున్నామని, పోలీస్ శాఖ వద్ద కూడా నో అబ్జక్షన్ తీసుకున్నామని, మున్సిపల్ అధికారులు మాత్రం ఆ కళాశాల మైదానంలో గోతులు, ఇతర కట్టడాలు కడుతున్నారని కుంటి సాకులు చెబుతూ, సభ జరుగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాలయాపన లేకుండా నోసభకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నేతలు, పిట్టల భూమేష్ అంకారి భాను వరద వెల్లి స్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుంచి గణేష్ బహిష్కరణ



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేసిన జిల్లా కమిటీ సభ్యుడు అన్నల్దాస్ గణేష్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్టు సీపీఐ(ఎం) రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మూషం రమేష్ వెల్లడించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతం లో పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేసిన సందర్భంలో పార్టీ నుంచి షోకాజ్ నోటీస్ ఇచ్చామన్నారు. అయినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోగా, ప్రజాసంఘాలను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నాలు చేశాడన్నారు. అందుకని శుక్రవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి తక్షణమే సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ నుంచి, ఆయన నిర్వహిస్తున్న అన్ని బాధ్యతల నుంచి బహిష్కరించామని తెలిపారు. ఇకపై సీపీఐ(ఎం) పార్టీకి అన్నల్దాస్ గణేష్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య, ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, ఎర్రవెల్లి నాగరాజు, జవ్వాజి విమల, సూరం పద్మ, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

దళితులు, రాజ్యాంగం పట్ల బీజేపీ కుట్ర

దళిత సమ్మిట్ రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : రాజ్యాంగ హక్కుల రక్షణకై డిసెంబర్ 4న ఢిల్లీలో జరుగనున్న భారీ బహిరంగ సభను దళిత ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దళిత సమ్మిట్ రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన దళిత సమ్మిట్ రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితుల పట్ల, భారత రాజ్యాంగం పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం దళితుల పట్ల అనుసరిస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టి రాష్ట్రపతికి అందజేస్తామన్నారు. దళితులకు 3ఎకరాల భూమి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని, 16 డిమాండ్ల సాధన కోసం ఢిల్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల అశోక్, జిల్లా అధ్యక్షులు మంద సుదర్శన్, జిల్లా నాయకులు ప్రభాకర్, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎ.నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నారం నర్సయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులురాలు విమల, బడే స్వామి దాస్, సందిల్ల నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

'కమలం' విలాపం

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇటీవల ప్రకటించిన 9 స్థానాల్లోని అభ్యర్థుల్లో బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ తప్ప మిగిలిన ఏ ఒక్క స్థానంలోనూ అభ్యర్థుల్లో బలమైన వారు ఎవరూ లేరనే చెప్పొచ్చు. గత ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఓట్ల సరళిని చూసినా పరిస్థితిని బేరీజు వేసుకోవచ్చు. ఒకటిరెండు చోట్ల తప్ప ఎక్కడా మూడో స్థానాన్ని కూడా నిలుపుకోలేకపోయింది.

మూడు ముక్కలైన మానకొండూర్ బీజేపీ

మానకొండూర్‌లో బీజేపీకి పెద్దగా బలం లేదనే చెప్పాలి. 2009 ఎన్నికల నాటి నుంచి పరిశీలించినా మూడుసార్లు జరిగిన శాసనసభ ఎన్నికల్లో నాలుగో స్థానంలోనే నిలిచింది. గడ్డం నాగరాజుకు కరీంనగర్ ఎంపీ సంజయ్ వ్యతిరేకవర్గం ఆశీస్సులు ఉండేవనే టాక్ ఉండేది. ఈ క్రమంలో సంజయ్ అనుచరుడిగా ఈ మధ్యకాలంలో నియోజకవర్గ స్థాయిలో పేరు తెచ్చుకున్న సొల్లు అజయ్‌వర్మ పేరు ఖరారు కావచ్చని అందరూ భావించారు. తీరా ఆయనకూ పార్టీ అధిష్టానం మొండిచేయి చూపింది. కాగా.. కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలం పని చేసి.. 2019లో బీఆర్ఎస్‌లో చేరి.. అక్కడ ఏ పదవీరాక, టిక్కెట్ కూడా కన్ఫార్మ్‌కాక బీజేపీలోకి వచ్చారు. ఇప్పుడు కమలం అధిష్టానం ఆరెపల్లి మోహన్‌ను అభ్యర్థిగా ప్రకటించడంతో టిక్కెట్ ఆశించిన నాగరాజు, అజయ్‌వర్మ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ నేపథ్యంలో గడ్డం నాగరాజు బీజేపీకి రాజీనామా చేశాడు.బీఆర్ఎస్‌లో చేరుతారనే టాక్ వినిపిస్తుండగా.. అజయ్ వర్మ స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాడు. మరోవైపు దరువు ఎల్లన్నకు మానకొండూర్ స్థానం అప్పగిస్తారని వార్తలు రాగా ఆయనకూ నిరాశే ఎదురైంది. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరే ఆలోచనలో పడ్డారు.

సిరిసిల్ల టికెట్‌పై లొల్లి..

యువ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలిగా పని చేసి ఇప్పుడు బీజేపీలో చేరిన రాణి రుద్రమదేవికి సిరిసిల్ల టికెట్ ఇవ్వడంపై స్థానిక బీజేపీ నాయకులు, పద్మశాలీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కమలం నేతలంతా గుస్సాగా ఉన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన రాణి రుద్రమదేవికి టిక్కెట్ ఎలా ఇస్తారంటూ నిలదీస్తున్నారు. పార్టీ దిష్టిబొమ్మల్ని దహనం చేసి నిరసన తెలుపుతున్నారు. మరోవైపు ఇక్కడి నుంచి టికెట్ ఆశించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమాకాంత్ రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిపోయారు. పద్మశాలీలకు టికెట్ ఇవ్వాలని కోరుతూ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా దగ్గర మంగళవారం బీజేపీ దిష్టిబొమ్మను తగలబెట్టారు. నియోజకవర్గానికి చెందిన మాజీ బీఆర్ఎస్ నేత లగిశెట్టి శ్రీనివాస్‌కు టికెట్ ఇస్తామని బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హామీ ఇచ్చి పార్టీలో చేర్చుకుంటే ఇప్పుడు బయటి వ్యక్తులకు ఎలా ఇస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జగిత్యాల అభ్యర్థిపై తీవ్ర విమర్శలు

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పని చేసిన భోగ శ్రావణి అవినీతి ఆరోపణలతో ఆమె తన పదవికి, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. స్థానిక సీనియర్ నాయకుడు ముదుగంటి రవీందర్‌రెడ్డిని కాదని 'కమలం' అధిష్టానం శ్రావణిని అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో రవీందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'మున్సిపాలిటీలోని అవినీతిపై నేను చేసిన పోరాటంతోనే భోగ శ్రావణి తన పదవికి రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమెను పార్టీలో చేర్చుకున్నా అధిష్టానం నిర్ణయాన్ని గౌరవించా. ఇప్పుడు నన్ను కాదని ఆమెకు టిక్కెట్ ఎలా ఇస్తారు?' అంటూ విలేకరుల సమావేశంలో ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. దీంతో అక్కడ శ్రావణి వెంట నడిచే పార్టీ క్యాడర్ తక్కువనే చెప్పవచ్చు.

కాంగ్రెస్ సెకండ్ లిస్టులో నాలుగు స్థానాలు ఖరారు

మొదటి పేజీ తరువాయి

నవతెలంగాణ-కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నా కాంగ్రెస్ సెకండ్ లిస్టు అభ్యర్థుల ప్రకటన శుక్రవారం సాయంత్రం విడుదలైంది. ఇందులో హుస్నాబాద్ బరిలో నిలిచేందుకు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు హైకమాండ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇక ఆశావహులు పోటీ లేని చొప్పదండిలో మేడిపల్లి సత్యం పేరును ఖరారు చేసింది. హుజూరాబాద్, కోరుట్లలో 'వొడితెల', 'జువ్వాడి' వారసుల పేర్లు ప్రకటించింది. ఇంకా కరీంనగర్, సిరిసిల్ల స్థానాలు పెండింగ్‌లోనే ఉంచింది. 2009 ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా గెలిచిన పొన్నం ప్రభాకర్ ఆ తర్వాత 2014, 2018 అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల నుంచి పోటీ చేసి వరుస ఓటమి పాలయ్యారు. ఇక గెలుపే లక్ష్యంగా పొన్నం ప్రభాకర్ బీసీ సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న హుస్నాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌ను ఎంచుకున్నారు. ఎన్నికల కోడ్ రాకముందు నుంచే హుస్నాబాద్‌లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే అక్కడ ఆ స్థానానికి పోటీగా ఉన్నా కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి టికెట్ కోసం ప్రయత్నాలు సాగించారు. అయినప్పటికీ హై కమాండ్ పొన్నం ప్రభాకర్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. చొప్పదండి స్థానం నుంచి పోటీగా చెప్పుకోదగ్గ ఆశావహులు ఎవరూ లేకపోవడంతో అధిష్టానం మేడిపల్లి సత్యం అభ్యర్థిత్వాన్ని రెండో విడతలో ఖరారు చేయడం గమనార్హం. మేడిపల్లికి టికెట్ ఇవ్వడం పట్ల ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

హుజూరాబాద్, కోరుట్లలో వారసులకు టికెట్లు

హుజూరాబాద్ స్థానం నుంచి గత ఉప ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం నాయకుడు బల్మూరి వెంకట్ బరిలోకి దిగిన విషయం తెలిసిందే.. అయితే ఆయన స్థానికేతరుడు కావడం తో కనీస డిపాజిట్ ఓట్లు కూడా దక్కలేదు. ఎన్నికల వాతావరణం ఏర్పడిన తొలి రోజుల్లో మళ్లీ బల్మూరికే టికెట్ ఇస్తారని అందరూ భావించారు. తీరా బీఆర్ఎస్‌లో కీలక నేతగా ఉన్న వొడితల సతీష్‌బాబు ఫ్యామిలీకి చెందిన ప్రణవ్‌బాబు కారు దిగి హస్తం గూటికి చేరారు. దీంతో హుజూరాబాద్ బరిలో దిగేందుకు ప్రణవ్ బాబుకు అవకాశం ఇస్తూ కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో సీనియర్ రాజకీయ నాయకుడిగా పేరున్న వొడితల రాజేశ్వరరావు మనవడు ప్రణవ్ బాబు కావడంతోనే ఆయనకు టికెట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇక కోరుట్ల నియోజకవర్గంలో మాజీ మంత్రి సీనియర్ నాయకుడు జువ్వాడి రత్నాకర్‌రావు తనయుడు నర్సింగరావుకే అవకాశం దక్కింది.

కరీంనగర్, సిరిసిల్లలో వీడని ఉత్కంఠ..

ఎన్నికల వాతావరణం మొదలైనప్పటి నుంచి ఉమ్మడి జిల్లాలో కరీంనగర్ కాంగ్రెస్ టికెట్‌పై అందరి దృష్టిమళ్లింది. గతంలో పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ అనూహ్యంగా హుస్నాబాద్‌కు పయనం కావడంతో ఆ స్థానానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుల నుంచి పోటీ పెరిగింది. ఏకంగా కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు 15 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా ఉన్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ఎం.సత్యనారాయణ మనవడు రోహిత్‌రావు టికెట్ కోసం పోటీ పడ్డారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కొత్త జైపాల్‌రెడ్డికి టికెట్ కన్ఫామ్ అనే భావన అందరిలోనూ వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్‌ను ఢీకొట్టే స్థాయి అభ్యర్థులు ఎవరు అని చూస్తున్న క్రమంలో ఆ పార్టీ నుంచి రెబల్ అభ్యర్థిగా బొమ్మకల్ సర్పంచ్ కురుమిళ్ల శ్రీనివాస్ పేరు కూడా తెరమీదకు వచ్చింది. ఈ నలుగురిలో టికెట్ కోసం ఢిల్లీ స్థాయి ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే తొలి మలి విడత జాబితాలో కరీంనగర్ అభ్యర్థిని ప్రకటించకపోవడం పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మరోవైపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్‌కు గట్టి పోటీని ఇచ్చే వ్యక్తిగా పేరు ఉన్న కేకే మహేందర్‌రెడ్డి పేరు ఖరారు అవుతుందని అందరూ భావించారు. అయినప్పటికీ రెండు జాబితాలో కూడా సిరిసిల్ల స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థి పేరు ప్రకటించకపోవడం గమనార్హం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 నియోజకవర్గాలకు గాను ఇప్పటివరకు 11 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ హైకమాండ్ కరీంనగర్, సిరిసిల్ల స్థానాలను పెండింగ్‌లోనే ఉంచింది.

కాంగ్రెస్‌లో చేరిన నేలకంటి రాము

నవతెలంగాణ-గోదావరిఖని:



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

గోదావరిఖని యువ నాయకుడు నేలకంటి రాము తన అనుచరులు 500 మందితో కలిసి కాంగ్రెస్‌లోకి చేరారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మక్కాన్‌సింగ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు డబ్బు లు ఆశ చూపి నాయకులను కొంటున్నారని, కానీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారన్నారు. ఈ ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తు న్న తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

గతంలో కాంగ్రెస్ పాలనతోనే కష్టాలు

రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

గతంలో కాంగ్రెస్ పాలనతోనే ఇన్ని కష్టాలని, కాంగ్రెస్‌ను మళ్లీ నమ్మితే బతుకులు ఆగం అవుతాయని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 11,12 డివిజన్లో ఎమ్మెల్యే ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన అంతా చీకటి మయం అని, 60 ఏళ్ల కాంగ్రెస్ పాలన మూలంగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కష్టాలు నెలకొన్నాయని అన్నారు. తెలంగాణ భవితకు భరోసాగా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో సీఎం కేసీఆర్ రూపొందిచారని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజా మ్యానిఫెస్టో అన్నారు. హైదరాబాద్‌లో భూకబ్జాలు, దందాలు చేసి సంపాదించిన డబ్బు సంచులతో వచ్చే నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు బోడ్డు రజిత రవీందర్, కోఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు కౌశికహరి, వడ్డెపల్లి శంకర్, తోడేటి శంకర్ గౌడ్, శ్రావణ్, సదానందం తదితరులున్నారు.

బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు అన్నారు. స్థానిక తిలకనగర్‌లోని విశ్వం కమ్యూనిటీ హాల్ తిలక్ నగర్ పట్టణ కమిటీ పరిధి 5 డివిజన్ల బీఆర్ఎస్ మహిళా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాబోవు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చందర్‌నిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో తిలక్ నగర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు చెలుకలపల్లి శ్రీనివాస్, పట్టణ కమిటీ ఇన్‌చార్జ్ వంగ శ్రీనివాస్, కార్పొరేటర్లు కొమ్ము వేణు, పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, నాయకులు మాదాసు రామ్మూర్తి, కరుక శ్రీనివాస్, మెరుగు చంద్రమౌళి తదితరులున్నారు.

ఖని కూరగాయల మార్కెట్‌ను ఆధునీకరిస్తా

కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:



వ్యాపారులతో మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్

తనను ఈసారి ఆశీర్వదించి, ఒక్క అవకాశం కల్పిస్తే సుందరంగా, సౌకర్యవంతంగా గోదావరిఖని కూరగాయల మార్కెట్‌ను ఆధునీకరిస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కొత్త కూరగాయల మార్కెట్‌లో శుక్రవారం ఉదయం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సందర్శించారు. అనంతరం వ్యాపారస్తులను కలిసి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యేగా చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశంఇవ్వండి.. కూరగాయల మార్కెట్‌ను సుందరీకరణ చేయడమే నా లక్ష్యమని అన్నారు. స్థానిక శాసన సభ్యుడు అభివృద్ధిని గాలికి వదిలేశాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి మనుగడ సాగించాలంటే బీఆర్ఎస్‌ను మరోమారు అధికారంలోకి తీసుకురావాలి

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:




మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

సింగరేణి మనుగడ సాగించాలంటే... కార్మిక హక్కులు సాధించబడాలంటే... బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు అధికారంలోకి తీసుకురావాలని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి కార్మికుల జీవితాలను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, వారసత్వ ఉద్యోగాలను పోగొట్టి కార్మికుల వారసుల జీవితాలను కష్టాల పాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కార్మికులను కంటికి రెప్పలాగా కాపాడుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది సీఎం కేసీఆర్అని, సింగరేణి మనుగడ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఆయన అన్నారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే-2వ గనిలో శుక్రవారం ఆయన ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను, కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించింది, కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది తెలంగాణప్రభుత్వామన్నారు. బొగ్గుబ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటేనే సింగరేణి గనులకు, కార్మికులకు మనుగడని సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రామమూర్తి, శేషగిరి, కార్పోరేటర్ ఇంజపురి పులిందర్, కోఆప్షన్ సభ్యుడు చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు మంద రమేష్, పోలాడి శ్రీనివాస్‌రావు, తదితరులున్నారు.

కాంగ్రెస్ 39, 47వ డివిజన్ల

అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-గోదావరిఖని:



నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న బొంతల రాజేష్

కాంగ్రెస్ పార్టీ39వ డివిజన్ అధ్యక్షుడిగా లవకుమార్ యాదవ్‌ను, 47వ డివిజన్ అధ్యక్షుడిగా మేకల హరికృష్ణను నియమించారు. ఈ మేరకు పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆయనకు శుక్రవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఓసీపీ-5లో ఘనంగా 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు



మాట్లాడుతున్న జీఎం చింతల శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే-5 ఓసీపీలో సింగరేణి స్థాయి 54వ రక్షణ పక్షోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా కన్వీనర్, జీఎం (హెచ్ఆర్‌డీ) కార్పొరేట్ బీహెచ్.వెంకటేశ్వర్‌రావు, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, జీఎం సేఫ్టీ కార్పోరేట్ కె.గురవయ్య హాజరై రక్షణ జెండాను ఆవిష్కరించారు. ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా 26 నుంచి నవంబర్ 3 వరకు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ రక్షణ పక్షోత్సవాలను ప్రతి సంవత్సరం మనం మర్చిపోకుండా గుర్తుచే యుటకు ఒక సమీక్ష లాంటిదని, ప్రతి ఒక్కరూ రక్షణలో ముందు కు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ఏరియా సేఫ్టీ అధికారి బండి సత్యనారా యణ, పీవో చంద్రశేఖర్ తదితరులున్నారు.

మధుమేహం, బీపీపై అవగాహన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే 11వ గనిపై మధుమేహం, బీపీ లక్షణాలు, నివారణ చర్యలు గురించి శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్ మధుమేహం వ్యాధి లక్షణాలు, మధుమేహం, బీపీ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-గోదావరిఖని:



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం పట్ల అంతర్గాం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. అంతర్గాం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, బీఆర్ ఎస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు, మండల కమిటీల నాయకులు, అనుబంధ సంఘాల కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వేతన సవరణ బకాయిలు, లాభాల వాటా చెల్లించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి వేతన సవరణ, లాభాల్లో వాటా చెల్లించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బూపెల్లి బానయ్య, ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణు మాధవ్, కార్యవర్గ సభ్యుడు బుడిగె బీరయ్యలు యాజమాన్యంకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇటీవలే ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకొని 11వ జాతీయ బొగ్గు వేతన ఒప్పంద బకాయిలు, 32శాతం లాభాల్లో వాటా చెల్లించారని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు స్వల్ప పెన్షన్ వారి అవసరాలకు అనుగుణంగా లేనందువలన, గౌరవప్రదమైనజీవితం గడపడానికి ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం ఉందని, ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా వేతన ఒప్పంద సవరణ బకాయిలు, 32శాతంలాభాల్లో వాటా, సవరించిన బేసిక్ ఆధారంగా పెన్షన్ విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఇ-మెయిల్ ద్వారా లేఖ పంపామని వారు తెలిపారు.

'ఉత్తంకుమార్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదు'



జమ్మికుంట : మాట్లాడుతున్న సదయ్య

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్‌ పార్టీ నాయకులు కాంగ్రెస్‌ పార్టీకి చెందిన ఉత్తంకుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదని బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ నాయకులు ఎలక్షన్‌ కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చిన విషయంపై వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, టౌన్‌ ప్రెసిడెంట్‌ కసుబోసుల వెంకన్న, నాయకులు రాచపల్లి రమేష్‌, గొట్టె ప్రభుదాస్‌, వాసాల సుధీర్‌, మడిపెల్లి అశోక్‌, పోతుల శ్రీనివాస్‌, కొత్తూరి సాగర్‌, నాగేంద్ర పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై అభాండాలు వేయడం తగదు

నవతెలంగాణ - వీణవంక



వీణవంక : నియామకపు పత్రం అందజేస్తున్న నాయకులు

కాంగ్రెస్‌పై అభాండాలు వేయడం బీఆర్‌ఎస్‌ పార్టీకి తగదని పీసీసీ సభ్యుడు కర్ర భగవాన్‌రెడ్డి, కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. కాంగ్రెస్‌ పార్టీ రైతుల సంక్షేమం కోసం పాటుపడుతోందని, నవంబర్‌ 2లోపు రైతులందరికీ రైతుబంధు వేయాలని ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించిందన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్‌ను బద్నాం చేసేందుకు బీఆర్‌ఎస్‌ కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌ పార్టీ, రేవంత్‌ దిష్టిబొమ్మలను దహనం చేయడాన్ని వారు ఖండించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన పార్టీ అనుబంధ సంఘాలు కాంగ్రెస్‌ ఎస్సీ సెల్‌ మండల అధ్యక్షుడు మాదాసు సునీల్‌, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కాటిపెల్లి అజయ్‌ని శాలువాతో సత్కరించారు. నాయకులు మండల అనిల్‌రెడ్డి, గట్టయ్య, అడిగొప్పుల వెంకటయ్య, ఎల్బాక సదయ్య, తిరుపతి, గట్టయ్య పాల్గొన్నారు.

ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్‌ గజ్జల కాంతం

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్‌ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌ స్టేడియంలో నవంబర్‌ 4న తెలంగాణ ప్రజాగర్జన పేరుతో నిర్వహించే భారీ బహిరంగ సభను అన్ని ప్రజా సంఘాలు, కులసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మెన్‌ గజ్జల కాంతం కోరారు. శుక్రవారం నగరంలోని డాక్టర్‌ బీఆర్‌.అంబేద్కర్‌ స్టేడియాన్ని నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ప్రజాగర్జనకు ఉమ్మడి జిల్లా నుంచి లక్షమందిని తరలించడానికి ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు దేశంలోని వివిధ రాష్ట్రాల నాయకులు, బీసీ, మైనార్టీ, దళిత, గిరిజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ సభను రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బీసీ లెక్కలు ఎందుకు తేల్చడం లేదని ప్రశ్నించారు. అందరి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఆయనవెంట నాయకులు జీఎస్‌.ఆనంద్‌, సముద్రాల అజయ్‌, కలర్‌ సత్తన్న, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై దాడికి యత్నించడం సిగ్గుచేటు

బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు

నవతెలంగాణ - తిమ్మాపూర్‌ : ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్‌ కార్యకర్తలు దాడికి యత్నించడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్‌ పార్టీ కరీంనగర్‌ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అన్నారు. తిమ్మాపూర్‌ మండల కేంద్రంలోనిపార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్‌ నాయకులు అర్ధరాత్రి సమయంలో క్యాంపు కార్యాలయానికి చొరబడటం సిగ్గు చేటని విమర్శించారు. దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికల్లో నిలబడి గెలవాలన్నారు. సమావేశంలో తిమ్మాపూర్‌, గన్నేరువరం మండలాల అధ్యక్షులు రావుల రమేష్‌, గంప వెంకన్న, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, దుద్దెనపల్లి సొసైటీ చైర్మెన్‌ అనభేరి రాధాకిషన్‌రావు, జెడ్పిటిసి మాడుగుల రవీందర్‌, కార్యాలయ ఇన్‌చార్జి నాయిని వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మాల మహానాడు ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ - తిమ్మాపూర్‌ : తిమ్మాపూర్‌ మండలం అలుగునూర్‌లో మాల మహానాడు ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర కార్యదర్శి, గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్‌ బీఆర్‌.అంబేద్కర్‌ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ముత్తమల్ల నాగభూషణం, దాసం దాసం సుధాకర్‌, ముత్తమల్ల లింగమూర్తి, తంబ రాజయ్య, కటకం సంజీవ్‌ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వీణవంక

మండల కేంద్రంతో పాటు రెడ్డిపల్లి గ్రామంలో మాలమహానాడు సంఘం నాయకులు శుక్రవారం ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాలను ఆవిష్కరించి, కేక్‌ కట్‌ చేశారు. సంఘం మండల గౌరవ అధ్యక్షుడు పోతుల నర్సయ్య మాట్లాడుతూ సంఘం ఐక్యతకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు కండ్లే నరసయ్య, మండల ఉపాధ్యక్షుడు సమిండ్ల ప్రకాష్‌, నాయకులు వోరెం రవీందర్‌, భోగం శ్రీజన్‌, వోరెం సాగర్‌, సమీన్ల బాబురావు, మాదాసి సునీల్‌, వోరెం భానుచందర్‌, ఎడ్ల శ్రీనివాస్‌, కడబండ ప్రవీణ్‌ కుమార్‌ పాల్గొన్నారు.

జమ్మికుంటకు తరలిన బీఆర్‌ఎస్‌ నాయకులు

నవతెలంగాణ - వీణవంక



జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్‌ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి వీణవంక మండలం నుండి భారీ సంఖ్యలో యువకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వీణవంకలో కౌశిక్‌ రెడ్డి నివాసం వద్ద జెండా ఊపి బైక్‌ ర్యాలీ ప్రారంభించారు. ఆయనే బైక్‌ నడిపి యువతలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు, ప్రజాప్రతినిధులు మునిపట్ల తిరుపతిరెడ్డి, మాడ సాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడిగా కేసీఆర్‌ సంక్షేమ కార్యక్రమాలు

కరీంనగర్‌ మేయర్‌ సునీల్‌రావు

నవతెలంగాణ - కరీంనగర్‌ : సీఎం కేసీఆర్‌ రైతు బాంధవునిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రైతుల బాగోగులు కోరుతుంటే.. కాంగ్రెస్‌ నాయకులు రైతుల పట్ల కుట్రలు, కుతంత్రాలు, కక్షసాధింపు చర్యలకు పాల్పడటం చాలా దుర్మార్గం అని కరీంనగర్‌ మేయర్‌ యాదగిరి సునీల్‌రావు అన్నారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులు, ప్రజల మీద ఉన్న కాంగ్రెస్‌ నాయకులు ఉన్న కోపం, ద్వేషం, కక్ష బయటపడ్డాయని తెలిపారు. గతంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌ రెడ్డి వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్‌ ఎందుకు..3 గంటల విద్యుత్‌ చాలు అని ప్రకటనలు చేస్తే.. కాంగ్రెస్‌ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మానిక్‌ రావ్‌ ఠాక్రే రైతుబంధు ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని ఆరోపించారు. ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్‌ మోసపూరితమైన వైఖరిని ఎండగట్టాలని కోరారు. కాంగ్రెస్‌ ఎన్ని కుట్రలు చేసినా బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సమావేశంలో కార్పొరేటర్లు గందె మాధవిమహేష్‌, గుగ్గిల్ల జయశ్రీ, గంట కళ్యాణిశ్రీనివాస్‌, వాల రమణరావు, బండారి వేణు, నేతికుంట యాదయ్య, ఏదుల్ల రాజశేఖర్‌, కాశెట్టి లావణ్యశ్రీనివాస్‌, లెక్కల స్వప్నవేణు, కొండపల్లి సరితసతీష్‌, అర్ష కిరణ్మయిమల్లేషం, ఎడ్ల సరితఅశోక్‌, సల్ల శారదరవీందర్‌, కోల భాగ్యలక్ష్మి ప్రశాంత్‌, దిండిగాల మహేష్‌, కుర్ర తిరుపతి, కోల మాలతిసంపత్‌, జంగిలి సాగర్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు ఉయ్యాల శ్రీనివాస్‌, ఖరీం, జశ్వంత్‌, కుంబం అనిల్‌, హమీద్‌ పాల్గొన్నారు.

కర్నాటక దంపతులకు దత్తత ఉత్తర్వులు



దత్తత ఉత్తర్వులు అందిస్తున్న కలెక్టర్‌

నవతెలంగాణ - కరీంనగర్‌ : మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌ బాలున్ని దత్తత తీసుకున్న కర్నాటక దంపతులకు దత్తత ఉత్తర్వులను కలెక్టర్‌ డాక్టర్‌ బి.గోపి శుక్రవారం అందజేశారు. స్పెషలైజ్డ్‌ అడాప్షన్‌ ఏజెన్సీ కరీంనగర్‌ ఆధ్వర్యంలో గత నెలలో 15 సంవత్సరాల బాలున్ని కర్నాటకకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా దత్తత తీసుకున్న దంపతులు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ.. దత్తత తీసుకున్న బాబును 9వ తరగతిలో సీబీఎస్‌ఈలో చేర్పించామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డీసీపీఓ శాంత, ఐసీపీఎస్‌ సిబ్బంది తిరుపతి, రాజు, రమేష్‌ పాల్గొన్నారు.

'బడుగు, బలహీన వర్గాల కోసమే ధర్మ సమాజ్‌ పార్టీ'

నవతెలంగాణ - హుజూరాబాద్‌ రూరల్‌ : బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడటానికి ధర్మసమాజ్‌ పార్టీ ఏర్పడిందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిలువేరు రాకేష్‌ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో ధర్మసమాజ్‌ పార్టీ 119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని, అందులో భాగంగానే తనపై నమ్మకం ఉంచి హుజురాబాద్‌ అభ్యర్థిగా ప్రకటించడంపై వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్‌ మహరాజ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సారి ధర్మసమాజ్‌ పార్టీ గుర్తు అయిన టార్చ్‌ లైట్‌ కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీకాంత్‌, నాయకులు రాకేష్‌, గట్టు మల్లు, రాజు, సది, అశోక్‌, శ్రీనివాస్‌, సందీప్‌ పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ - హుజూరాబాద్‌ రూరల్‌ : మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలోని పోచమ్మతల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పోచమ్మతల్లి, బొడ్రాయి, భూ లక్ష్మి- మహ లక్ష్మీ దేవతలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్క గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. సర్పంచ్‌ తాటికొండ పుల్లాచారి, మంతెన శ్రీనివాస్‌. సమ్మయ్య, జూపాక నర్సింహచారి, చంద్ర శేఖరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అక్యూప్రెషర్‌ మెడికల్‌ క్యాంపు

నవతెలంగాణ - కరీంనగర్‌ : కరీంనగర్‌ 10వ డివిజన్‌ కట్టరాంపూర్‌లో అసోసియేషన్‌ ఆఫ్‌ అలైన్స్‌ క్లబ్‌ ఇంటర్నేషనల్‌, అలైన్స్‌ క్లబ్‌ మహశక్తి ఆధ్వర్యంలో మెడికల్‌ క్యాంపును ఏర్పాటు చేశారు. నగర మేయర్‌ యాదగిరి సునీల్‌రావు స్థానిక కార్పొరేటర్‌ కాసర్ల ఆనంద్‌తో కలిసి అక్యూప్రెషర్‌ థెరఫీ మెడికల్‌ క్యాంపును ప్రారంభించారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - తిమ్మాపూర్‌ : మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్‌ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నుస్తులాపూర్‌లో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు, సర్పంచ్‌ రావుల రమేష్‌ ఆధ్వర్యంలో మైనారిటీలు బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బేతి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌ రెడ్డి, పెట్టం రమేష్‌, దుర్గింటి సంజీవరెడ్డి, సయ్యద్‌ శౌకత్‌ అలి, సయ్యద్‌ హుస్సేన్‌ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి గెల్లు పరామర్శ

నవతెలంగాణ - వీణవంక : రాష్ట్ర టూరిజం డవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మెన్‌ గెల్లు శ్రీనివాస్‌ చిన్ననాటి స్నేహితుడైన ఇస్సాక్‌ తల్లి అక్తర్‌ బేగం మృతిచెందగా శుక్రవారం మండలం కేంద్రంలోని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట దేవునూరి రాజేందర్‌ ఉన్నారు.

కల్వలలో కాంగ్రెస్‌ అభ్యర్థి ప్రచారం



నవతెలంగాణ - శంకరపట్నం

శంకరపట్నం కల్వల గ్రామంలో కాంగ్రెస్‌ పార్టీ మానకొండూర్‌ నియోజకవర్గ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం చేశారు. కాంగ్రెస్‌ 6 గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు గోపగాని బసవయ్య, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌, అడితం కుమార్‌, నాయకులు పాల్గొన్నారు.


ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్‌ఎస్‌

నవతెలంగాణ - హుజూరాబాద్‌ : కాంగ్రెస్‌ పార్టీ ఉద్దేశాలను వక్రీకరించి బీఆర్‌ఎస్‌ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని కాంగ్రెస్‌ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు అన్నారు. శుక్రవారం ఆయన హుజూరాబాద్‌లో మాట్లాడుతూ.. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌ రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించారని అన్నారు. రాష్ట్రంలో అందుతున్న సంక్షేమ పథకాలు అన్ని నవంబర్‌ రెండు లోపు లబ్దిదారులకు అందజేయాలని కాంగ్రెస్‌ పార్టీ తరపున ఎన్నికల అధికారికి చెప్పారని అన్నారు. నాయకులు కిరణ్‌, సుశీల, పుష్పలత, అప్పల రఘుపతి పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు

ఎక్సైజ్‌ సీఐ ఎండీ.అక్బర్‌ హుస్సేన్‌

నవతెలంగాణ - జమ్మికుంట



గుడుంబా, అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట ఎక్సైజ్‌ సీఐ ఎండీ.అక్బర్‌ హుస్సేన్‌ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట స్టేషన్‌ పరిధిలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో దాడులు జరిపి 70 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. 29 లీటర్ల నాటుసారా, 2999 లీటర్ల బెల్లం పానకం, 119 కిలోల బెల్లం, 22 లీటర్ల అక్రమ మద్యం బాటిళ్లను, 26 లీటర్ల బీరు బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 2 టీవీఎస్‌ ఎక్సెల్‌ ద్విచక్ర వాహనాలను సీజ్‌ చేశామన్నారు. మూడు మండలాల్లో 128 మందిని బైండోవర్‌ చేసినట్టు తెలిపారు. గంజాయి సరఫరా, అమ్మకాల ఎలాంటి సమాచారం ఉన్నా సీఐ నెంబర్‌ 8712658812 ఫోన్‌చేసి తెలపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

c m y k

మహాలక్ష్మి ఆలయంలో ఎంపీ అరవింద్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఎంపి అరవింద్

నవతెలంగాణ- మెట్‌పల్లి

కోరుట్ల బీజేపీ అభ్యర్థి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన తరువాత మొట్టమొదటిసారిగా నియోజకవర్గాంలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడు తుందని దానికి కోరుట్ల నియోజకవర్గం నాంది కానుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణంలోని బిఎల్ఎన్ గార్డెన్స్‌లో ఎస్టీ, గిరిజన కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రాజేశంగౌడ్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, మనోహర్ రెడ్డి, కేడీసీసీ జిల్లా మెంబర్ రాంచందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, గుర్రాల రాజేందర్‌రెడ్డి, బాల ముకుందం, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కోలుముల రమణ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



మాట్లాడుతున్న కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు చేయాలని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట, డబ్బా, వర్షకొండ, కోమటి కొండాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి సంజయ్‌కుమారతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చామన్నారు. వైద్య వృత్తిలో ఉంటూ కూడా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నాడని పేర్కొన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ధర్మసాగర్ కాలనీ వద్ద ఉన్న కల్యాణ మండపంలో బూతు లెవెల్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంఠం భారతి, ఎంపీపీ జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పొనకంటి వెంకట్, సర్పంచులు లింగంపల్లి గంగాధర్, సుద్దాల దివ్య వాణి, దొంతుల శ్యామల, శ్రీను, ఎంపీటీసీ దేశెట్టి శాంతి జీవన్, కోఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి,నాయకులు నేమూరి సత్యనా రాయణ, కంఠం రమేష్, జాజాల జగన్‌రావు, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, మామిడి సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేరాలకు శిక్షలు..

- ఆయా పార్టీల అభ్యర్థులపై ఈసీ నిఘా..
- అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

రాష్ట్రంలో ఎన్నికల వేడి మరిత రాజుకొంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నుంచి ఆయా రాజకీయ పార్టీల్లో హడావిడి మొదలయ్యింది. గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు ముందుకెళ్తుండగా వీరి విజయం కోసం కార్యకర్తలు ఆరాటపడుతున్నారు. అందుకోసం ఎత్తుగడలు, వ్యూహాలు పన్నుతున్నారు. అంతే కాదు గెలుపే ధ్యేయంగా చేసుకున్న కొందరు ఎలాంటి అవకతవకలకైనా పాల్పడే వకాశాలు లేకపోలేదు. అనుకూల ప్రాంతాల్లో రకరకాలుగా ప్రలోభాలతో ఆకర్షించుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఫలితంగా ఒక్కోసారి ఎన్నికల ప్రక్రియకే విఘాతం కలగుతుంది. ఇలాంటి వాటిని నిరోధించడానికి ఎన్నికల ప్రక్రియ వెలువడినప్పటి నుంచి ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినట్లే. ఈ యమావళిని ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల అధికారులు, అభ్యర్థులు విధిగా పాటించాల్సిందే. ఉల్లంఘించిన వారు చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారు. నియమావళిని ఉల్లంఘిస్తే ఎలాంటి శిక్షలు విధిస్తారంటే...



ఇవి శిక్షలు :

అభ్యర్థి గానీ అతని ఏజెంట్ గానీ ఓటరుకు బహుమానం ఇవ్వ కూడదు, పోటీ చేయమని పోటీ నుంచి విరమించుకోమని బహుమతులు ఇవ్వకూడదు.

- జాతి, కులం, మతం బాష ఆధారంగా ఓటు వేయమని వేయొద్దని చెప్పకూడదు.
- ఓటరును పోలింగ్ స్టేషన్‌కు వాహనంపై తీసుకెళ్లడం, తీసుకురావడం చొయొద్దు.
- ఇవన్నీ నేరాలుగా పరిగణిస్తారు. వీటికి పాల్పడిన వారికి మూడేళ్ల వరకు జైలు రూ.3వేల జరిమానా విధిస్తారు.
- ఎన్నికల్లో మతం జాతి కులం బాషా, వర్గ పోరాటాలను సృష్టిస్తే మూడేళ్ల జైలు, రూ.మూడు వేల జరిమానా విధిస్తారు.
- పోలింగ్ సమయానికి 48 గంటల ముందు పోలింగ్ ఏరియాలో సభ జరపడం, హాజరవ్వడం నేరం. దీనికి శిక్ష మూడేళ్ల జైలు, రూ. మూడు వేల వరకు జరిమానా.
- ఎన్నికల సమావేశంలో అశాంతిని గందరగోళాన్ని సృష్టిస్తే రూ. 250 వరకు జరిమానా విధిస్తారు.
- ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లలను ముద్రించే వ్యక్తి పేరు, చిరునామాను కరపత్రంపై వాల్ పోస్టర్‌పై ముద్రించాలి. అలా ముద్రించనిప్రింటర్‌కు ఆరునెలల జైలు, రూ200 వరకు జరిమానా విధిస్తారు. లేదా రెండూ విధిస్తారు.
- ఓటింగ్ రహస్యంగా ఉండకుండా బహిర్గతం చేస్తే మూడు నెలల జైలు శిక్ష విధిస్తారు.
- ఎన్నికల అధికారులు అభ్యర్థుల గెలుపునకు ప్రయత్నిస్తే నేరం అవుతుంది. ఒకరికి ఓటు వేయమని గానీ ఓటు వేయవద్దని గానీ చెప్పినా నేరం కింద లెక్క. అందుకు అధికారులకు ఆరునెలల జైలు శిక్ష జరిమానా వేస్తారు.
- అభ్యర్థులు ప్రింట్ చేయించిన ఎన్నికల సామగ్రి కాపీలను అధికారులకు అందచేయాలి. దీనిని అతిక్రమిస్తే ఆరునెలల జైలు లేదా జరిమానా లేదా రెండూ విధిస్తారు.
- పోలింగ్ తేదీ నాడు పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్లలోపు ప్రచారం నిషేధం. అలాచేస్తే రూ.250 జరిమానా
- ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద శబ్దాన్ని వినిపించడం లౌడ్ స్పీకర్ వాడడం నిషేధం. ఆందోళన కలిగే అరవడం అసభ్యకరంగా ప్రవర్తించడం నేరం. ఎన్నిక అధికారులకు, సిబ్బందికి ఆటంకం కలిగించేలా ప్రవర్తించినా నేరమే అవుతుంది. వీటికి శిక్ష మూడు నెలలు జైలు లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. పైనేరాన్ని ఎవరైనా చేశారని, చేస్తున్నారని ప్రిసైడింగ్ అధికారి నమ్మితే ఆ వ్యక్తులను అరెస్ట్ చేయమని పోలీసులకు ఆదేశించవచ్చు.
- పోలింగ్ స్టేషన్ లో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వ్యక్తిని ప్రిసైడింగ్ అధికారి అక్కడి నుంచిబయటికి పంపే అధికారం ఉంది. అదే వ్యక్తి మళ్లీ పోలింగ్ స్టేషన్‌కు వస్తే మూడు నెలల జైలు శిక్ష లేదా జరిమానా విధించవచ్చు లేదా రెండూ విధించే అవకాశం ఉంది.
- ఎన్నికల నిర్వహణలో అధికారులు తమ బాధ్యతలను ఉల్లంఘించినా నేరమే అవుతుంది. అందుకు శిక్ష రూ.500 జరిమానా.
- ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ఏజెంట్‌గా, పోలింగ్‌ఏజెంట్ గా, కౌంటింగ్ ఏజెంట్ గా వ్యవహరిస్తే మూడు నెలల జైలు లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలు ఉన్నాయి.
- పోలింగ్ బూతు ఆక్రమిస్తే ఐదేళ్ల జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తారు.
- పోలింగ్ స్టేషన్ నుంచి ఎవరైనా మోసపూరితంగా ఈవీఎంలు, బ్యాలెట్ బాక్సులు తీసుకెళ్లేందుకు ప్రయత్నించినా నేరమే. అందుకు శిక్ష ఐదేళ్ల జైలు రూ ఐదువేల జరిమానా.
- ఒకరి ఓటును మరోకరు వేస్తే, ఐదేళ్ల జైలు రూ. ఐదు వేల వరకు జరిమానా విధిస్తారు.
- ఈ చట్టం కింద శిక్షకు గురైన వారు ఆరు సంవత్సరాల వరకు ఎన్నికలయ్యేందుకు అనర్హులు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

- జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక విరూపాక్షి ఫంక్షన్ హాల్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరానికి ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే



రక్తదానం చేస్తున్న పోలీసు అధికారులు

నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడుతూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమరులైన పోలీసు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జగిత్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో పాటుగా కరీంనగర్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది, స్థానిక బ్లడ్ బ్యాంక్ వైద్యులు, సిబ్బంది సహకారం పట్ల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో సుమారు 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, బీఎస్ఎఫ్ సిబ్బంది, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకరరావు, భీం రావ్, డీఎస్పీలు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు నటేశ్, కోటేశ్వర్, రమణమూర్తి, ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్ఐలు వేణు, రామకృష్ణ, జనిమియా, ఎస్ఐలు, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్, బిఎస్ఎఫ్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- తెలంగాణ జన సమితి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్

నవతెలంగాణ -మెట్‌పల్లి

నాలుగు గుంటల స్థలంలో రెండు బొంగులు పాతి, దానికి తెలంగాణ క్రీడా ప్రాంగణం అని తాటికాయంత అక్షరాలతో బోర్డు పెట్టినంత మాత్రానా అది క్రీడా ప్రాంగణం ఎలా అవుతుందని తెలంగాణ జన సమితి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ అన్నారు. మెట్‌పల్లి కోర్టు పక్కన ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణానికి సంబంధించిన ఫొటో కాపీని విలేకర్లకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెట్‌పల్లి పట్టణంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఏ కొంత ఖాళీ జాగా కనిపించినా అక్కడ రెండు వేల రూపాయల విలువైన రెండు ఇనుప స్తంభాలు పాతాడం, దాన్ని క్రీడా ప్రాంగణం పేరిట అట్టహాసంగా ప్రారంభించడం, సంబరాలు చేసుకోవడం ఒక్క తెలంగాణలో తప్ప మరే రాష్ట్రంలో కనిపించలేదని విమర్శించారు. కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో ఒక్క పాంశాలకు కూడా క్రీడా సామగ్రి సరఫరా చేయకపోవడం, ఆటలు ఆడించకపోవడతో పాటు, క్రీడా ఉపాధ్యాయుల్ని కూడా నియమించలేదన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరిట ఇటీవల కోట్ల రూపాయల్ని వృథాగా ఖర్చు పెట్టిన



ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం



తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉపయోగపడే క్రీడారంగానికి మాత్రం నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రచార ఆర్భాటాన్ని మానుకుని క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్లని అందించడంతో పాటు, ప్రతి గ్రౌండులో మౌలిక సదుపాయాల్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
జగిత్యాల
శనివారం 28.10.2023

పాలకులకు ఓటుతోనే బుద్ధి చెబుతాం

- గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవి గౌడ్

నవతెలంగాణ-మేడిపల్లి

15లక్షల మంది గల్ఫ్ కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవి గౌడ్ అన్నారు. గురువారం రాత్రి ఖతార్‌లో తెలంగాణ కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గల్ఫ్‌లో ఉన్న కార్మికులు, గల్ఫ్ నుంచి వాపస్ వచ్చి గ్రామాల్లో స్థిరపడ్డ వారు, గల్ఫ్ ప్రవాసుల కుటుంబ సభ్యులు ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అన్నారు. గల్ఫ్ బాధిత కుటుంబాలు, గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో భారీగా నామినేషన్లు వేయించాలని నిర్ణయించారు. సిరిసిల్ల, వేములవాడ, కోరుట్ల, జగిత్యాల, బాల్కొండ, నిర్మల్ లాంటి గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలలో గల్ఫ్ కార్మిక నాయకులు పోటీ చేయాలనే మరొక ప్రతిపాదన వచ్చిందని, కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలలో గల్ఫ్ కార్మిక కుటుంబాలతో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని చూస్తున్నట్టు గల్ఫ్ సంఘాల సభ్యులు, గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిళ్ళ రవిగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడు చెన్నమనేని తిరుపతి యాదవ్, తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడు మధు, తెలంగాణ వెల్ఫేర్ అసోయేషన్ అధ్యక్షుడు ఖాజా నిజామొద్దీన్, ఖతార్ జాగృతి అధ్యక్షురాలు నందిని, బీఆర్ఎస్ ఖతార్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ ,అబ్బగొని ,దోహ తెలుగు సమితి అధ్యక్షుడు పంచిత ధర్మరాజ్ యాదవ్, సుందరగిరి శంకర్‌గౌడ్, తాల్లపెల్లి ఎల్లయ్య గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలను మ్యానిఫెస్టోలో పొందుపర్చాలి

నవతెలంగాణ - జగిత్యాల

గ్రామ పంచాయతీల్లో ఏండ్లు వెట్టిచాకిరి చేస్తూ చాలీచాలని వేతనాల్లో ఇబ్బందులు పడుతున్న కార్మికుల సమస్యలను మ్యానిఫెస్టోల్లో పొందుపర్చాలని అన్ని సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీల అధ్యక్షులకు వినతిపత్రం అందజేసినట్టు సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ, రాష్ట్ర కార్యదర్శి పులి మల్లేశం తెలిపారు. పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్, పంపు ఆపరేటర్లను, కారోబార్లను, ట్రాక్టర్ డ్రైవర్లను, వీరందరికీ కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ రద్దు చేయాలని, ధర్నాలు సమ్మెలు చేసిన కార్మికులకు న్యాయం జరగలేదన్నారు. ఆయా పార్టీలు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

కొప్పుల స్నేహలత ప్రచారం



మాట్లాడుతున్న కొప్పుల స్నేహలత

నవతెలంగాణ-ఎండపల్లి

ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి, ఎల్.ఎం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత కొత్తపేట, పడకల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఏ విధంగా అభివృద్ధి చెందిందో వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, పడకల్ సర్పంచ్ కంది లావణ్య విష్ణు, వెల్గటూరు ఏఎంసీ డైరెక్టర్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, కొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాకల అంజయ్య, మామిడిపల్లి రామయ్య , చుంచు మల్లేశం, మ్యాకల రాజేశం, కుమ్మరి రాజేశం, రాయమల్లు పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత



తనిఖీలు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీల్లో రూ.87.500 నగదును పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో నగదు సీజ్ చేసి, జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించినట్టు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

గడప గడపకు బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, అదేవిధంగా మంథని నియోజక వర్గంలో జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధూకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్యయాదవ్, ఉపసర్పంచ్ మద్దెల దివాకర్, వార్డు సభ్యులు పెయ్యల సుమలత రవి, తాండ్ర నర్సమ్మ మధూకర్, సోమిడి శ్రీను, సింగిల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, తదితరులున్నారు.

జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



సిబ్బందితో సమీక్షిస్తున్న జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. శ్రీధర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప కేంద్రాల వారిగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు వాటి పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ.. పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలని, అబా కార్డ్స్ రోజువారి టార్గెట్స్ పూర్తి చేసేటట్లుగా సంబంధిత సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజితరెడ్డి, వైద్యాధికారి, డాక్టర్ హరీష్ కుమార్, హెచ్‌ఈ, సీహెచ్‌ఓ విజయభాస్కర్, ఫార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్ హేమ పిహెచ్ఎన్ సూపర్‌వైజర్లు కృపాకర్ ఉష ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, పాల్గొన్నారు.

ఒడ్యాడ్‌లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండలంలోని ఒడ్యాడు గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చెలిమెడ లక్ష్మీనరసింహా రావుకు మద్దతుగా గడపగడపకు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వంగ వెంకటేశం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమ్య ఆది రెడ్డి ,మండల అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నరేష్ ,మండల వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్ , గ్రామ సర్పంచ్ జయశ్రీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు



పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సోమ నరేష్, బైరా అంజయ్య, రాజేందర్, రాజేశం, తిరుపతిగౌడ్, గణేష్, ప్రమోద్, మహేందర్, లక్ష్మణ్, గంగమల్లయ్య సుమన్, రాజేశం, గంగరాజం, గంగారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

- జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

పీసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్‌రావుల ఆధ్వర్యంలో చీకటి ప్రశాంత్, భానుచందర్, రొయ్యల శ్రీధర్ దడిగెల దేవేందర్, కల్యాణ్‌తో పాటు మండల కేంద్రానికి చెందిన సుమారు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవునూరి సతీష్, గ్రామ రైతు బంధు కన్వీనర్ చల్లా సమ్మయ్య, గ్రామ అధ్యక్షుడు అలువోజు రవీందర్ చారిలు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహార ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

గోదావరిఖని స్థానిక మార్కండేయ కాలనీలోని కరీంనగర్ ఆశాజ్యోతిలో గోదావరిఖని సింధూర ఇంజనీరింగ్‌లో చదువుకున్నటువంటి 2013-2016 బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులు వారి యొక్క స్నేహితుడు గుడిపాటి రిత్విక్ రెడ్డి గత నెల రోడ్ యాక్సిడెంట్‌లో చనిపోగా, అతని జ్ఞాపకార్థం నిరుపేద నిస్సహాయ పిల్లలకి పౌష్టికాహార ప్యాకెట్లు శుక్రవారం పంపిణీ చేశారు. కరీంనగర్ ఆశాజ్యోతి సంస్థ అధ్యక్షురాలు మమత ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చినటువంటి తోటి విద్యార్థులను అభినందించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ మండలంలోని సిరికొండ, తకలపల్లి గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోకబాపురెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, కోట శంకర్, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులడు గడీల గంగాప్రసాద్ ,గ్రామ సర్పంచ్ గాండ్ల వీణ స్వామి,ఎంపిటిసి దొప్పల హైమావతి జలందర్,జిల్లా రైతు సమితి సభ్యులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కథలపూర్

అనారోగ్యం కారణంగా మనస్తాపానికి గురైన మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన బైరా రాజ గంగారాం పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నేండ్లుగా గంగారాం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాడు. తన కొడుకు కూడా మానసిక వికలాంగుడు అవడం వలన మనస్తాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమార్తె ఫిర్యాదు మేరకు ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా పాతపల్లి మల్లయ్య



నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-గోదావరిఖని:

కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా పాతపల్లి మల్లయ్యను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాగూర్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కోడ్ అమల్లోకి వచ్చాక నిబంధనలు ఏలా ఉల్లంఘిస్తారు

నవతెలంగాణ-మంథని


మాట్లాడుతున్న అయిలి ప్రసాద్

కాంగ్రెస్ పార్టీ రైతు బంధుకు వ్యతిరేకం కాదని,ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చాక బీఆర్ఎస్ నాయకులు నియమ నిబంధనలను ఎలా ఉల్లంఘిస్తారని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు.శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్‌లు వచ్చాయని బీఆర్ఎస్ నాయకులు రైతుల మీద మొసలి ప్రేమ చూపుతున్నారని, రైతుల వడ్లు కల్లాల్లో నెలల తరబడి ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఒక్కరూ కూడా మాట్లాడలేదన్నారు. పీసీసీ చీఫ్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని ఖండించారు. నిజంగానే రైతుల మీద ప్రేమ ఉంటే నవంబర్2లోగా రైతుల ఖాతాల్లో రైతుబంధు జమచేసి రైతుల పట్ల మీ చిత్తశుద్ధి నిరూపించుకో వాలన్నారు.ఈసమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

ఓటరు హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-మంథని


హెల్ప్ లైన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంథని ఆర్డీవో

మంథని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శుక్రవారం ఓటరు హెల్ప్‌లైన్ ఫిర్యాదుల కంట్రోల్ రూమును ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంథని ఆర్డీవో హనుమ నాయక్ ప్రారంభించారు.ఓటరు హెల్ప్‌లైన్ ఫిర్యాదుల కంట్రోల్ రూమ్‌లో ఓటర్ల ఫిర్యాదుల పరిష్కారానికి ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.హెల్ప్‌లైన్ ఫిర్యాదుల పరిష్కారం కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉంటున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-మంథని


పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

మంథని మండలం మైదుపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల పోచం శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఆయనకు పుట్ట మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త శ్రీనివాస్,మిట్ట సత్యనా రాయణ, మిరియాల ప్రసాదరావు,భీముని వెంకటస్వామి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కళాబృందం ప్రదర్శన



మాట్లాడుతున్న ఎస్సైరాణి వర్మ

నవతెలంగాణ-మంథని

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిష నర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు రామ గుండం పోలీ స్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు శుక్రవారం మంథని పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంథని పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాటలు పాడారు. అదేవిధంగా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే పోలీసులు ఉన్నారనే విషయాన్ని ప్రజలు మరువద్దన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మహిళా ఎస్సై రాణివర్మ, పోలీస్ కళాబృందం సభ్యులు నాతరి శ్రీనివాస్, ఇనుముల సమ్మయ్య, దాసరి సదానందం, మంథని పోలీస్ కానిస్టేబుళ్లు,సిబ్బంది,పాల్గొన్నారు.

ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

• కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

నవ తెలంగాణ-పెద్దపల్లి


మాట్లాడుతున్న కలెక్టర్

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ జిల్లా ఎన్నికల వ్యయనోడల్ అధికారిణి సి.శ్రీమాలతో కలిసి ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో సమీక్షించారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారిణి సి.శ్రీమాల మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల వ్యయ వివరాల నమోదు ఒక అంశమైతే, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరో ఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉం టూ విధులు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ ఎన్నికలవ్యయ పరిశీలకులు, మా స్టర్ ట్రైనర్ రాంమోహన్, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వై లెన్స్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

ఆగం కావద్దు...ఆలోచన చేయాలే

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని


మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

ఎన్నికలు రాగానే మనల్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం చేస్తారని,మనం ఆగం కాకుండా ఆలోచన చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.మంథని మండల కేంద్రములోని మహాలక్ష్మి గార్డెన్‌లో మంథని మండల బీఆర్ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి హాజరైన కార్యకర్తలను చూస్తుంటే సంతోషం కలుగుతుందన్నారు. గతంలో కంటే ఈసారి ఉమ్మడి కమాన్‌పూర్ మండలం నుంచి పదివేల మెజార్టీ వచ్చేలా కన్పిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే చీకటి అని, కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ వెలుగులు ఉండవని ఆయన అన్నారు.ఆనాడు2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అమాయకంగా ఉంటూ ప్రజలను నమ్మించి మోసం చేసి మనల్ని దొంగదెబ్బ తీసిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు.నోట్ల సంచులు, మందు సీసాలను నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్‌పార్టీ అని,ప్రజలను నమ్ముకున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. గడపగడపకు బీఆర్ఎస్‌పార్టీ మ్యానిఫెస్టోను తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన బొజ్జ శ్రీనివాస్, బొజ్జ అనిల్, చొప్పరి జగన్, గొర్రె రాజేందర్, బొజ్జ మునీందర్, మెండే శ్రీనివాస్, కందునూరి రాజేశంతో పాటు పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, సీఎం సహకారంతో నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల స్వరూప-తిరుపతి, ఉప సర్పంచ్ పద్మ-కొమురయ్య, కందునూరి ఓదెలు, భగవాన్, మామిడి కొమురయ్య తదితరులున్నారు.

దాసరిని భారీ మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని మూడో సారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని సుల్తానా బాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పురం ప్రేం చందర్‌రావు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ దాసరిమనోహర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొలుగురి వెంకటలక్ష్మి అంజయ్యగౌడ్, ఎంపీటీసీ గట్టు శ్రీనివాస్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

8వ కాలనీలో పోలీస్ కళా బృందం ప్రదర్శన


ప్రదర్శనలిస్తున్న పోలీస్ కళా బృందం సభ్యులు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిష నర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు రామగుండం పోలీ స్ కమిషనరేట్ పోలీ స్ కళాబృందం సభ్యులు శుక్రవారం గోదావరిఖని 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 8వ కాలనీ పట్టణ కేంద్రం లోని షిర్కే బస్ స్టాండ్ వద్ద పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాటలు పాడారు. అదేవిధంగా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే పోలీసులు ఉన్నారనే విషయాన్ని మరవద్దని తెలిపారు. పోలీస్ కళాబృందం సభ్యులు నాతరి శ్రీనివాస్, ఇనుముల సమ్మయ్య, దాసరి సదానందం, దంతెనపల్లి సంపత్‌లు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిన బొంకూరి భాగ్యలక్ష్మీ


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో పెద్దపల్లి 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మీ, బొంకూరి సురేందర్‌లు ఎంఐఎం పార్టీకి రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అక్రమ కేసులు, వార్డులకు వచ్చే నిధులలో జరిగే అవినీతి అక్రమాలను అరికట్టడానికే బీఎస్పీలో చేరానని భాగ్యలక్ష్మీ అన్నారు. పెద్దపల్లి నుంచి దాసరి ఉషని ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

గొర్ల యూనిట్లు మంజూరు చేయాలి :మారం తిరుపతి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

డీడీలు చెల్లించిన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం గొర్ల యూనిట్లు మంజూరు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 7న రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతకు సంబంధించి గొర్రెల యూనిట్లు పంపిణీ చేయడానికి డీడీలు కట్టాలని ప్రకటన చేయగా రాష్ట్రంలో సుమారుగా 1,20,000 మంది గొల్ల కురుమలు సెప్టెంబర్ నెల నాటికి డీడీలు చెల్లించారని తెలిపారు. కేవలం 27 వేల గొల్ల కురుమలకు మాత్రమే గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారన్నారు. డీడీలు కట్టిన లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు ఇవ్వాలని, లేని పక్షంలో డీడీలు చెల్లించిన వారి అకౌంట్లకు నగదు బదిలీ రూపంలో సొమ్ములను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎలుకరాజు యాదవ్, నాయకులు వేల్పుల కుమార్ యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో ఆర్మీ జవానుల శాంతి ర్యాలీ



జెండా ఊపి కవాతును ప్రారంభిస్తున్న సీపీ సుబ్బారాయుడు

నవతెలంగాణ - హుజురాబాద్

త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ప్రజాస్వామ్యం ఉట్టిపడేలా నిర్వహిస్తామని కరీంనగర్ సీపీ సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో ఆర్మీ జవానులు ప్రత్యేక పోలీసు బలగాలతో సివిల్ పోలీసులతో కలిసి భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై సూపర్ బజార్ రోడ్డు నుండి బస్ డిపో రోడ్డు వరకు అక్కడి నుండి సైదాపూర్ క్రాస్ రోడ్ వరకు అక్కడి నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీ జవానులకు, పోలీసులకు హుజురాబాద్ పట్టణ ప్రజలు ప్రముఖులు విద్యార్థులు, మేధావులు ,ఉద్యోగులు ,వైద్యులు ఆటోడ్రైవర్లు, ఉపాధ్యాయులు పూల వర్షాన్ని కురిపించి జై జవాన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. మంగళ హారతులతో మహిళలు వారికి స్వాగతం పలికారు. పిల్లలు, యువకులు ఆర్మీ జవానులకు బొకేలు, పూలదండలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ఒక భాగమని వాటిని ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరగడానికి అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, హుజురాబాద్ ఆర్డీఓ ఎస్.రాజు, ఏసీపీ జీవన్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, సీఐలు బొల్లం రమేష్, సంతోష్, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు ఆపేందుకు కాంగ్రెస్ కుట్ర

ఓటు నమోదు గడువు సద్వినియోగం చేసుకోవాలి

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్



నవతెలంగాణ - కరీంనగర్

రైతుబంధు రద్దు చేయాలని ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం రైతులను కష్టాలపాలు చేయడమేనని.. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. శుక్రవారం నగరంలోని మీసేవా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పకుండా ఓట్లకోసం రైతుల వద్దకు వెళ్తే తరిమికొడుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రైతులకు రెతుబంధు పేరిట పెట్టుబడి సాయం అందిస్తూ అండగా నిలుస్తోందన్నారు. కళ్యాణాలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా లాంటి అనేక సంక్షేమ పథకాలను అపేయాలని కోరిన ఆశ్చర్యపోనక్కర్లేదన్నారు. కేసీఆర్ రైతుల సంక్షేమ కోసం కృషిచేసే గొప్ప వ్యక్తి అన్నారు. రైతులకు 3 గంటల విద్యుత్ సరిపోతుందని మాట్లాడే రేవంత్‌రెడ్డి రైతులు కష్టాలు ఏం తెలుసునని మండిపడ్డారు. కర్నాటకలో 5 గ్యారెంటీలు అమలు చేయకపోవడంతో అక్కడి ప్రజలు ప్రభుత్వంపై మండిపడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మద్దని కోరారు. ఓటరు నమోదు గడువును 18 సంవత్సరాలు నిండిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రశాంత్‌రెడ్డి, దీకొండ కుల్‌దీప్‌వర్మ, షౌకత్, సాయిచంద్, సత్తినేని శ్రీనివాస్, నవాబ్, గందె కల్పన పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి సబ్బని వెంకట్ సాయం



ఇన్సూరెన్స్ చెక్కును అందజేసి పరామర్శిస్తున్న వెంకట్

నవతెలంగాణ - హుజూరాబాద్ రూరల్ : హుజూరాబాద్ మండలంలోని కందుగుల గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఇప్పలపల్లి గ్రామానికి చెందిన హరికృష్ణ, శివమణి 4నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో మృతుల తల్లితండ్రులను హెచ్సీఎల్ డైరెక్టర్, సామాజిక సహాయకర్త సబ్బని వెంకట్ పరామర్శించి ఓదార్చారు. పరామర్శ సమయంలో కుటుంబాన్ని ఆదుకుంటానని ఇచ్చిన మాట ప్రకారం హరికృష్ణ పనిచేస్తున్న ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి పలు దఫాలుగా చర్చలు జరిపి మృతుని కుటుంబానికి రావాల్సిన ఇన్సూరెన్స్ డబ్బులు 63 లక్షల రూపాయలను అందించేలా సహాయ సహకారాలు అందించి అండగా నిలిచారు. ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నందుకు సబ్బని వెంకట్ అనుచరులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇన్ఫోసిస్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాకంటక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిద్దాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి



మాట్లాడుతున్న మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - తిమ్మాపూర్

నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం హామీలతో ప్రజల్ని మోసం చేసిందని.. ఈ మోసకారి ప్రజా కంటక ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు, అందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, గృహలక్ష్మి ద్వారా ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అంటూ పది సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. పది సంవత్సరాల్లో పాలనలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మోసపూరిత వాగ్దానాలు చేసి అమలు చేయకుండా తమ కుటుంబం ఆస్తులు అంతస్తులు పెంచుకున్నారని విమర్శించారు. మూడు సంవత్సరాలకే కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ పిల్లర్ కుంగిపోయిందని.. దీంతో ఇందులో పెద్ద మొత్తంలో అవినీతి జరిగినట్లు రుజువైందన్నారు. అదేవిధంగా రెండు నెలల కింద ప్రారంభించిన కరీంనగర్ తీగల వంతెన పైన రోడ్డు నాణ్యత లేక తారు మొత్తం లేచి పైకి లేచిందన్నారు. ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి నాణ్యత ప్రమాణాలకు ఈ రెండు ప్రాజెక్టులు అద్దం పడుతుందని అన్నారు. అదేవిధంగా ఉన్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసినపుడు ఆయనకున్న ఆస్తులు ఎన్ని? ఈ పది సంవత్సరాలలో వేలకోట్ల రూపాయల ఆస్తులు, ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. గ్రామాలలో ఉన్న ప్రజల ఆర్థిక స్థితి మాత్రం ఎందుకు పెరగడం లేదని అన్నారు. ప్రజల్ని రక్షించే ప్రభుత్వం కాదు.. ఇది ప్రజల్ని భక్షించే ప్రభుత్వంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వాన్ని గద్దెదించేంతవరకు ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, ఈ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. తిమ్మాపూర్ నుండి పోరండ్ల మీదుగా చంజర్ల వరకు ఉన్న లింక్ రోడ్డును వెంటనే పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న వర్షాలకే కొట్టుకుపోయిన రోడ్లు, డ్రైనేజీలు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం సమరశీల పోరాటాలు చేస్తుందని అన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) మానకొండూరు జోన్ కార్యదర్శి సుంకరి సంపత్, జోన్ కమిటీ సభ్యులు మాతంగి శంకర్, శ్రీనివాస్, నాయకులు పైడిపల్లి ఐలయ్య, కసాడి పవన్ కుమార్, కసాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ - సైదాపూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి జరిగిందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి, లస్మన్నపల్లి, బూడిదిపల్లి, సోమారం, గేర్రెపల్లి, ఎగ్లాస్పూర్ గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెన్నంపల్లి మత్స్య గిరీంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామాల్లో ఆయన మాట్లాడుతు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో పల్లెల రూపురేఖలు మార్చమని అన్నారు. అభివృద్ధి మరింతగా కొనసాగడానికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బిళ్ల వెంకటరెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సర్పంచ్ అబ్బిడి పద్మరవీందర్‌రెడ్డి, నాయకులు పైడిపల్లి అరవింద్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు పార్టీలు ఓ అండర్ స్టాండింగ్‌కు : అంబటి జోజిరెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్ : రాష్ట్రంలో మూడు పార్టీలు ఒక అండర్ స్టాండింగ్‌కు వచ్చి ఎన్నికల మైదానంలోకి దిగుతున్నాయని, ఈ విషయం కరీంనగర్ అభ్యర్థి ఎంపిక విషయంలో స్పష్టం అవుతోందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరీంనగర్ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి అన్నారు. పైకి మాత్రం ఆరోపణలు చేసుకుంటూ లోపాయికారి ఒప్పందంతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్ ప్రజలను మరో సారి మోసగించేందుకు హిడెన్ ఏజెండా ఏర్పాటు చేసుకున్న మూడు జాతీయ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపిక అప్పటి నుంచే తమ స్కెచ్ వేస్తున్నారు అని అన్నారు. పైపైన కొట్లాడుతున్నట్టుగా నటిస్తూ కరీంనగర్ ప్రజల దృష్టి మరల్చి తమ లక్ష్యానికి అనుగుణంగా ఉండే వారే గెలవాలని స్కెచ్ వేసుకుని ముందుకు సాగుతున్నారు అని అన్నారు. కరీంనగర్ ప్రజలు ప్రధాన పార్టీల అభ్యర్థిని ఓడించి వారి కుట్రలను తిప్పికొట్టాలని వేడుకుంటున్నాను అన్నారు. సింహం గుర్తుపై మీ ఓటు వేసి, భారత దేశ విముక్తి కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ నిర్మించిన నేతాజీ ఏర్పాటు చేసిన పార్టీని అక్కున చేర్చుకోవాలని కోరారు.

ఆల్ ఇండియా ఫిడే చెస్ పోటీలలో అర్విన్‌ట్రీ విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాలల చైర్మెన్ రమణరావు

నవతెలంగాణ - కరీంనగర్

విశ్వనాథ్ చెస్ అకాడమీ కరీంనగర్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ పోటీలలో స్థానిక అర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచారు. అండర్-13 విభాగంలో పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి అశ్మిత్ సింగ్ మూడో బహుమతి గెలుపొందాడని పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు తెలిపారు. విద్యార్థికి చెస్ కప్‌ను రమణరావు విద్యార్థికి అందించి ప్రత్యేకంగా అభినందించారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే ఈటల తట్టెడు మట్టి పోసిండా..

ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి



మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట

ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్ బీజేపీ నుండి గెలిచిన రెండు సంవత్సరాలలో హుజురాబాద్ నియోజకవర్గంలో తట్టెడు మట్టి అయినా పోసిండా అని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి పెద్దిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గస్థాయి యువ సమ్మేళనం సమావేశంలో కౌశిక్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ఆపాలని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ లెటర్ రాయడం దారుణమన్నారు. ఒక్కసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపిస్తే జమ్మికుంటను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 100 కోట్లతో నాయని చెరువును టూరిజం పాయింట్‌గా చేస్తానని, ఔటర్ రింగ్ రోడ్డు, ఆర్అండ్‌బీ రోడ్డు, స్పోర్ట్స్ స్టేడియం, అండర్ బ్రిడ్జి నిర్మాణం చేస్తానన్నారు. వావిలాల, చల్లూరు, శనిగరం, ఉప్పల్‌ను మండలాలుగా చేస్తానన్నారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎన్నికల నియోజకవర్గం ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతు.. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వల్లే హుజురాబాద్ పీవీ జిల్లా ఏర్పడలేదని ఆరోపించారు. ఈటల రాజేందర్ హుజరాబాద్‌లో ఓడిపోతున్నానని భయంతో వేరే నియోజకవర్గంలో కూడా పోటీ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, కేడీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నగంటి సంపత్, ధర్మారం సింగిల్‌విండో అధ్యక్షుడు కట్టంగూరు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలినేని సత్యనారాయణరావు, నాయకులు మొలుగు దిలీప్, గాజుల భాస్కర్, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జగిత్యాల
శనివారం 28.10.2023
9

పాలకులకు ఓటుతోనే బుద్ధి చెబుతాం

-గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవి గౌడ్



నవతెలంగాణ-మేడిపల్లి

15లక్షల మంది గల్ఫ్ కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవి గౌడ్ అన్నారు. గురువారం రాత్రి ఖతార్‌లో తెలంగాణ కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గల్ఫ్‌లో ఉన్న కార్మికులు, గల్ఫ్ నుంచి వాపస్ వచ్చి గ్రామాల్లో స్థిరపడ్డ వారు, గల్ఫ్ ప్రవాసుల కుటుంబ సభ్యులు ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అన్నారు. గల్ఫ్ బాధిత కుటుంబాలు, గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో భారీగా నామినేషన్లు వేయించాలని నిర్ణయించారు. సిరిసిల్ల, వేములవాడ, కోరుట్ల, జగిత్యాల, బాల్కొండ, నిర్మల్ లాంటి గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలలో గల్ఫ్ కార్మిక నాయకులు పోటీ చేయాలనే మరొక ప్రతిపాదన వచ్చిందని, కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలలో గల్ఫ్ కార్మిక కుటుంబాలతో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని చూస్తున్నట్టు గల్ఫ్ సంఘాల సభ్యులు, గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిళ్ళ రవిగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు చెన్నవానేని తిరుపతి యాదవ్, తెలంగాణా గల్ఫ్ సమితి అధ్యక్షుడు మధు, తెలంగాణ వెల్ఫేర్ అసోయేషన్ అధ్యక్షుడు ఖాజా నిజమొద్దిన్, ఖతార్ జాగృతి అధ్యక్షురాలు నందిని, బీఆర్ఎస్ ఖతార్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ ,అబ్బగౌని ,దోహ తెలుగు సమితి అధ్యక్షుడు పంచిత ధర్మరాజ్ యాదవ్, సుందరగిరి శంకర్‌గౌడ్, తాల్లపెల్లి ఎల్లయ్య గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు మ్యానిఫెస్టోలో పొందుపర్చాలి

నవతెలంగాణ - జగిత్యాల

గ్రామ పంచాయతీల్లో ఏండ్లు వెట్టిచాకిరి చేస్తూ చాలీచాలని వేతనాల్లో ఇబ్బందులు పడుతున్న కార్మికుల సమస్యలను మ్యానిఫెస్టోల్లో పొందుపర్చాలని అన్ని సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీల అధ్యక్షులకు వినతిపత్రం అందజేసినట్టు సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ, రాష్ట్ర కార్యదర్శి పులి మల్లేశం తెలిపారు. పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్, పంపు ఆపరేటర్లను, కారోబార్లను, ట్రాక్టర్ డ్రైవర్లను, వీరందరికీ కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ రద్దు చేయాలని, ధర్నాలు సమ్మెలు చేసిన కార్మికులకు న్యాయం జరగలేదన్నారు. ఆయా పార్టీలు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

కొప్పుల స్నేహలత ప్రచారం



మాట్లాడుతున్న కొప్పుల స్నేహలత

నవతెలంగాణ-ఎండపల్లి

ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి, ఎల్.ఎం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత కొత్తపేట, పడకల్ గ్రామాల్లో ప్రచారం నిర్వ హించారు. తెలంగాణ ఏ విధంగా అభివృద్ధి చెందిందో వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, పడకల్ సర్పంచ్ కంది లావణ్య విష్ణు, వెల్గటూరు ఏఎంసీ డైరెక్టర్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, కొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాకల అంజయ్య, మామిడిపల్లి రామయ్య , చుంచు మల్లేశం, మ్యాకల రాజేశం, కుమ్మరి రాజేశం, రాయమల్లు పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత



తనిఖీలు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీల్లో రూ.87.500 నగదును పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో నగదు సీజ్ చేసి, జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించినట్టు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

గడప గడపకు బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, అదేవిధంగా మంథని నియోజక వర్గంలో జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధూకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్యయాదవ్, ఉపసర్పంచ్ మద్దెల దివాకర్, వార్డు సభ్యులు పెయ్యాల సుమలత రవి, తాండ్ర నర్సమ్మ మధూకర్, సోమిడి శ్రీను, సింగిల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, తదితరులున్నారు.

జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



సిబ్బందితో సమీక్షిస్తున్న జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. శ్రీధర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప కేంద్రాల వారిగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు వాటి పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ.. పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలని, అబా కార్డ్స్ రోజువారి టార్గెట్స్ పూర్తి చేసేటట్లుగా సంబంధిత సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజితరెడ్డి, వైద్యాధికారి, డాక్టర్ హరీష్ కుమార్, హెచ్‌పీ, సీహెచ్‌వో విజయభాస్కర్, ఫార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్ హేమ పిహెచ్ఎన్ సూపర్వైజర్లు కృపాకర్ ఉష ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, పాల్గొన్నారు.

ఒడ్యాడ్‌లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండలంలోని ఒడ్యాడు గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చెలిమెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా గడపగడపకు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వంగ వెంకటేశం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమ్య ఆది రెడ్డి ,మండల అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నరేష్ ,మండల వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్ , గ్రామ సర్పంచ్ జయశ్రీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు



పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సోమ నరేష్, బైరా అంజయ్య, రాజేందర్, రాజేశం, తిరుపతిగౌడ్, గణేష్, ప్రమోద్, మహేందర్, లక్ష్మణ్, గంగమల్లయ్య, సుమన్, రాజేశం, గంగరాజం, గంగారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

- జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ గుజ్జల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్‌రావుల ఆధ్వర్యంలో చీకటి ప్రశాంత్, భానుచందర్, రొయ్యల శ్రీధర్ దడిగెల దేవేందర్, కల్యాణ్‌లతో పాటు మండల కేంద్రానికి చెందిన సుమారు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవునూరి సతీష్, గ్రామ రైతు బంధు కన్వీనర్ చల్లా సమ్మయ్య, గ్రామ అధ్యక్షుడు అలువోజు రవీందర్ చారిలు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

పిల్లలకు పౌష్టికాహార ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

గోదావరిఖని స్థానిక మార్కండేయ కాలనీలోని కరీంనగర్ ఆశా జ్యోతిలో గోదావరిఖని సింధూర ఇంజనీరింగ్‌లో చదువుకున్నటువంటి 2013-2016 బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులు వారి యొక్క స్నేహితుడు గుడిపాటి రిత్విక్ రెడ్డి గత నెల రోడ్ యాక్సి డెంట్‌లో చనిపోగా, అతని జ్ఞాపకార్థం నిరుపేద నిస్సహాయ పిల్లలకి పౌష్టి కాహార ప్యాకెట్లు శుక్రవారం పంపిణీ చేశారు. కరీంనగర్ ఆశాజ్యోతి సంస్థ అధ్యక్షురాలు మమత ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చినటువంటి తోటి విద్యార్థులను అభినందించారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కథలపూర్

అనారోగ్యం కారణంగా మనస్తాపానికి గురైన మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన బైరా రాజ గంగారం పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నేండ్లుగా గంగారం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాడు. తన కొడుకు కూడా మానసిక వికలాంగుడు అవడం వలన మనస్థాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమార్తె ఫిర్యాదు మేరకు ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ మండలంలోని సిరికొండ, తకలపల్లి గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోకబాపురెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, కోట శంకర్, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులడు గడిల గంగా ప్రసాద్ ,గ్రామ సర్పంచ్ గాండ్ల వీణ స్వామి,ఎంపిటిసి దొప్పల హైమవతి జలందర్,జిల్లా రైతు సమితి సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా పాతపల్లి మల్లయ్య



నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-గోదావరిఖని:

కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా పాతపల్లి మల్లయ్యను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ ఉత్తర్వులను అందజేశారు. తన నియా మకానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాగూర్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.